క్లుప్తంగా

టెట్ ఫీజు తగ్గించాలి

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక్కో పేపర్‌కు వెయ్యి రూపాయల చొప్పున 2 పేపర్లకు 2 వేలు చెల్లించాల్సి వస్తుందని, గతంలో ఒక పేపర్‌కు రూ.300 రూపాయలు, రెండు పేపర్లకు రూ.400 రూపాయలు ఉండటంతో పాటు ఎస్సీ, ఎస్టీ, వికలాంగులతో ఫీజులో రాయితీ ఉండేదన్నారు.

వామపక్ష కూటమి విజయంపై సంబురాలు

ఖమ్మంమయూరిసెంటర్: ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం సాధించడంపై ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మతోన్మాద శక్తులకు స్థానం లేదని సంకేతమిచ్చిందని, రానున్న కాలంలో మతోన్మాద శక్తుల ఆగడాలను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, రాజు, పవన్, మనోజ్, ప్రసన్న పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: జేఎన్‌యూలో యునైటెడ్ లెఫ్ట్ ప్యానల్ విజయం సాధించడం పట్ల పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మస్తాన్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని పిండిప్రోలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, ఏబీవీపీలకు ఈ ఎన్నికలు చెంప పెట్టన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏబీవీపీ కుట్ర చేసి బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జేఎన్‌యూ విద్యార్థి నాయకులను అనేక మందిని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిందని ఆరోపించారు. అనేక సార్లు నాయకులపై భౌతిక దాడులు చేసినప్పటికీ వెనక్కు తగ్గకుండా విద్యార్థులు ఆర్ఎస్ఎస్, మతోన్మాద బీజేపీ పన్నిన కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టారన్నారు.

దేశసంపద కార్పొరేట్ శక్తులకు..



నివాళులర్పిస్తున్న నాయకులు

కామేపల్లి: దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు, ప్రైవేట్ వ్యక్తులకు ప్రధాని నరేంద్ర మోదీ కట్టబెడుతున్నారని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ముచ్చర్ల గ్రామంలో భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు మద్ధతు ధర చట్టం కోసం అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న రైతులను అణిచివేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోలా దర్గయ్య, షేక్ ఖాసీం, నాగుల్ మీరా, జగదీష్, సాహితి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ప్రేమలు
వినోద	ప్రేమలు
సాయిరాం	యమధీర
ఆదిత్య	రజాకార్
శ్రీనివాస	భీమా
సుందర్	హనుమాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	3
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	40	చుక్కకూర	3
బీర	36		20
దొండ	24	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటు చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	30	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	20		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	46		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం


కామేపల్లి: బర్లగూడెంలో..


రంగులు పూసుకుంటున్న సీపీ సునీల్‌దత్ దంపతులు


ఖమ్మంమయూరిసెంటర్: కేరింతలు కొడుతున్న యువతులు


రంగుపూస్తున్న మహిళ


యువతుల ఆనందం..


రంగు పూస్తున్న చిన్నారులు



రంగ్.. బర్‌సే..!

అంబరాన్నంటిన హోలీ సంబురాలు

హోలీ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కాముడి దహనంతో వేడుకలను ప్రారంభించగా.. సోమవారం ఉదయం ప్రజలు రంగుల్లో మునిగి తేలారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అంతా రంగులు పులుముకుంటూ సందడి చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగులు చల్లుకుంటూ డీజేలు, బ్యాండ్ మేళాల చప్పుళ్లకు నృత్యం చేశారు. - సాక్షి నెట్‌వర్క్




ఖమ్మంఅర్బన్: జిల్లా మహిళా ప్రాంగణంలో హోలీ వేడుకల్లో మేనేజర్ విజేత, యువతులు


చిన్నారుల కేరింతలు..


ఖమ్మంగాంధీచౌక్: కామదహనం ..


బ్యాంక్ కాలనీలో చిన్నారులు..


కస్బాబజార్ హనుమాన్ దేవాలయంలో సంబురాలు..


నృత్యం చేస్తున్న మహిళలు


మధురానగర్‌లో..


నేలకొండపల్లిలో..


తిరుమలాయపాలెం: హస్నాబాద్‌లో..


కూసుమంచిలో..


ఖమ్మంరూరల్: సీతారాంపురంలో..


ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో..

వైభవంగా డూండ్ వేడుకలు

కూసుమంచి: మండలంలోని లోక్యాతండాలో సోమవారం హోలీ వేడుకల్లో భాగంగా సంప్రదాయ డూండ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నిర్వహించిన కామదహనంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనగా అనంతరం ఈవేడుకలను జరిపించారు. తండాలో గత హోలీ నుంచి ఇప్పటి హోలీ వరకు జన్మించిన పలు కుటుంబాలకు చెందిన మగ బిడ్డకు అన్నప్రాశన, నామకరణం చేసే వేడుకగా ఈ డూండ్‌ను నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా గేరియాలు (వేడుకల పెద్దలు) తండావాసులతో కలిసి కోలాటం ఆడుతూ డూండ్ జరుపుకునే వారిళ్లకు వెళ్లారు. గేరియా,తండా పెద్దలు తమ సాంప్రదాయ పాటలతో తల్లీబిడ్డలను దీవించారు.


కామదహనంలో పాల్గొన్న తండావాసులు


డూండ్ వేడుకల్లో భాగంగా కోలాటం..


వేడుకల్లో తల్లీ చిన్నారి

ఘనంగా లక్ష్మీనారాయణ కల్యాణం


కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెలపాడు గ్రామంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో సోమవారం కల్యాణ వేడుకలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది హోలీ పండుగ రోజు ఆలయంలో స్వామివారి కల్యాణ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. కల్యాణం అనంతరం గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ గ్రామ పెద్దలు పుసులూరి రమేష్‌బాబు, సురేష్, వెంకటనారాయణ, వెంకన్న, ప్రభాకర్‌రావు, పుల్లయ్య, చిర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కూసుమంచి: పాలేరులోని జవహర్ నవోదయ విద్యార్థులకు సోమవారం కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యాలయ పూర్వ విద్యార్థుల సౌజన్యంతో సత్యసాయి బాలనేత్ర జ్యోతి కంటి వైద్యశాఖ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు. వైద్యులు మాదిరాజు అశోక్ విద్యార్థులకు, స్టాఫ్‌కు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే.శ్రీనివాసులు, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి కోక్యా నాయక్, ఏఏఓ శ్రీధర్, స్టాఫ్ నర్సు లక్ష్మి నారాయణమ్మ పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల అందజేత


గోటి తలంబ్రాలతో గ్రామస్తులు

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడి గ్రామంలో లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ఒలిచిన గోటి తలంబ్రాలను మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం అర్చకులకి అందజేశారు. గాదె వెంకటరెడ్డి , కాళంగి వీరబాబు, పోతరాజు ఉపేందర్, గాడిచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని 48వడివిజన్ సారథినగర్ మజిదే హోదాలో అల్లెసాయి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాటి వెంకయ్య, పీసీసీ నగర అధ్యక్షుడు ఎండి.జావిద్, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, మైనార్టీ చైర్మన్ ఎండి.హుస్సైన్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, భోజట్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నిజాం, అబ్బాస్, గౌస్, సయ్యద్ ముజహిద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు


ప్రచారం చేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే బీజేపీతోనే సాధ్యమని, కేంద్రంలో మళ్లీ ప్రధాని మోదీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అన్నారు. మండలంలోని కొత్త కొత్తూరు లో సోమవారం సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కేంద్రం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, పతకాలు పొందిన ప్రతీ ఒక్కరు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఖమ్మంలో బీజెపీ విజయం సాధిస్తుందని పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

నేలకొండపల్లి: ప్రతీ దుకాణం వ్యాపారి కూడ నిబంధనలు ఉల్లంఘించి సామాన్లు బయట పడితే సహించేది లేదని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తోట నాగరాజు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వ్యాపారులు రోడ్డుపై సామాన్లు పెడుతున్నా వారిపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. సోమవారం మండల కేంద్రంలోని పలువురు వ్యాపారులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మంగళవారం నుంచి సామాన్లు రోడ్డు మీద ఉంటే స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల కేంద్రంలో ప్రతీ వ్యాపారి వారు విక్రయించే సామాన్లు మొత్తం రోడ్డు మీదకు తీసుకురావటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్య కలుగుతుందన్నారు.

ప్రారంభమైన అంకమ్మతల్లి జాతర


పూజలందుకున్న అమ్మవార్లు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీఅంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల జాతర వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా భక్త జనం సమక్షంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు సోమవారం రాత్రి జాగరం చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతర ఐదు రోజులు పాటు జరుగుతుందని దేవాలయ కమిటీ వారు తెలిపారు. ఈ ఏడాది జాతర సంబరాలతోపాటు, దేవాలయ పునర్నిర్మాణం పూర్తి చేసుకుని ఈనెల 30న ప్రతిష్ఠ మహోత్సవం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

శివాలయంలో నాయకుల పూజలు

కూసుమంచి: బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తాండ్ర వినోద్‌రావును ప్రకటించగా ఆయన విజయం సాధించాలని కోరుతూ సోమవారం కూసుమంచి శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో బీజేపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, గుండా ఉపేందర్‌రెడ్డి, దామళ్ల ప్రభాకర్, కోడి వెంకన్న, వేముల జనార్ధన్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతా.. గుంతలమయం!

- అధ్వానంగా కొత్త బస్టాండ్ ఔట్‌గేట్ రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- బస్టాండ్ నుంచి రోడ్డుపైకి చేరుతున్న మురుగు


బస్టాండ్ నుండి రోడ్డుపైకి చేరుతున్న మురుగు


బస్టాండ్ ఔట్‌గేట్ రోడ్డుపై ఏర్పడిన గుంత

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్ఎస్పీ క్యాంపులో కొత్త బస్టాండ్ నిర్మించిన తర్వాత బస్టాండ్ ఔట్‌గేట్ వైపు సీసీ రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడంతో రహదారి అంతా గుంతలమయంగా మారింది. ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా గుంతలు పడుతూనే ఉన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక బస్సులు గుంతల ఎగుడుదిగులతో సమస్యలు తలెత్తుతున్నాయి. పదే పదే మరమ్మతులకు గురవుతున్నా.. శాశ్వత పరిష్కారం చూపించేందుకు అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

గుంతల్లో పడుతున్న వాహనదారులు..

బస్టాండ్ ఔట్ గేట్ నుండి బైపాస్ రోడ్డు వరకు మొత్తం రోడ్డు అంతా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉంది. బస్టాండ్ నుంచి బస్సు బయటకు రాగానే చిన్నచిన్న గుంతలు ఉండగా.. కొంత ముందుకు వెళ్లిన తర్వాత మసీదు ఎదురుగా పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వీటికి మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు గుంతల్లో పడిన సందర్భాలు ఉన్నాయి. పలుమార్లు గుంతలకు మరమ్మతులు చేసినా.. మళ్లీ గుంతలు ఏర్పడడంపై వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారే నాణ్యతాప్రమాణాలతో రోడ్లకు మరమ్మతులు చేయిస్తే గుంతలు ఎందుకు పడతాయని ప్రశ్నిస్తున్నారు.

రోడ్డుపైకి మురుగు..

నూతన బస్టాండ్ నుంచి మురుగు రోడ్డుపైకి చేరుతుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. బస్టాండ్‌లో టాయిలెట్ల నుంచి మురుగు బస్టాండ్ ఔట్‌గేట్ వైపు ఉన్న రోడ్డుపై ప్రవహించి డ్రెయినేజీన్‌లో కలుస్తుంది. రోడ్డుపై మురుగు ప్రవహిస్తుండగా ఆ ప్రాంతమంతా దుర్వాసన రావడంతో అక్కడకు రాగానే ముక్కులు మూసుకొని రావాల్సివస్తోంది. రోడ్డుపై మురుగు ప్రవహిస్తున్నా బస్టాండ్ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి, మురుగు సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



కొత్త బస్టాండ్ ఔట్ గేట్ రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై వాహనం నడపాలంటే ఇబ్బందికరంగా ఉంది. గుంతలతో రోడ్డు ఎగుడుదిగుడుగా మారింది. టైర్ కొంత బ్యాలెన్స్ తప్పినా కిందపడి గాయాలపాలవడమే. రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

– వెంకటేష్, వాహనాదారుడు, ఖమ్మం

దుర్వాసన వస్తోంది..



బస్టాండ్ నుండి మురుగు ఔట్‌గేట్ రోడ్డుపైకి చేరుతోంది. ఈ మురుగుతో రోడ్డుపై వెళ్తుంటే దుర్వాసన వస్తోంది. మురుగును డ్రెయినేజీలోకి వదలకుండా రోడ్డుపైకి పంపిస్తుండడంతో ఈ ప్రాంతమంతా అధ్వానంగా ఉంటుంది. అధికారులు మురుగు రోడ్డుపైకి రాకుండా చూడాలి.

– శ్రీను, స్థానికుడు